# కొడంగల్‌లో రూ.110 కోట్లతో శ్రీవారి ఆలయ విస్తరణ

**ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులకు పరిహారం చెల్లింపు**

**ఆలయ అభివృద్ధిపై సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి**

**కొడంగల్, జనవరి 2, ప్రభాతవార్త :** కొడంగల్ పట్టణంలోని శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు ప్రారంభమైయ్యాయి. శుక్రవారం ఆలయం చుట్టూ ఉన్న ఇళ్ళను తొలగిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు రూ.110 కోట్ల నిధులు కేటాయించింది. ఇళ్ల కోల్పోతున్న నిర్వాసితులకు పరిహారం చెల్లించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్ శ్రీవారి ఆలయ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కంకణం కట్టుకున్నట్లు స్దానికులు తెలిపారు. ఈ మేరకు నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశారు.



ఆలయం చుట్టూ ఉన్న ఇళ్లను తొలగిస్తున్న దృశ్యం



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## కలుషితాహారం తిని బాలుడు మృతి

**పలువురికి అస్వస్థత**

**యాచారం, జనవరి2, ప్రభాతవార్త :** కలుషితాహారం తిని బాలుడు మృతి చెందగా.. పలువురు తీవ్ర అనారోగ్య పాలయ్యారు. ఈ సంఘటన యాచారం మండల పరిధిలోని తమ్మలోనిగూడ గ్రామంలో చోటు చేసుకుంది. సిఐ నందీశ్వర రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..గత కొన్ని రోజులుగా జాయ్ దోర్ అలీ (24) రోమేసా ఖాతమ్ (19) తమ్మలోనిగూడలో ప్రుధ్వీ చారికి చెందిన పౌల్ట్రీ మిగతా 2లో

## తిరుగుబాటుపై వేటు



క్రమశిక్షణ చర్యల వివరాలు వెల్లడిస్తున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాన్‌సింగ్

**ధారూరు, జనవరి 2, ప్రభాతవార్త :** గడిచిన పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పనిచేసిన ఇద్దరు కాంగ్రెస్ నాయకులపై సస్పెన్షన్ వేటు పడింది. దారూర్ మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన మదనపల్లి ప్రవీణ్ కుమార్, నినావత్ విజయ్ కుమార్ ల ు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి వ్యతిరేకంగా ప్రచారం చేసినందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాన్సి ంగ్ శుక్ర వారం తెలిపారు. పార్టీ క్రమశిక్షణ కాపాడడం పార్టీ ప్రతిష్ట నిలబెట్టడం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

## ఆయన మాటంటే మాటే..

**సింగంపల్లి సర్పంచ్ ఆదర్శం- ఏళ్లతరబడి ఉన్న రోడ్డు సమస్య పరిష్కారం- ఎన్నికల హామీ అమలుపై గ్రామస్తుల హర్షం**



రోడ్డు పనులు పర్యవేక్షిస్తున్న సర్పంచ్

**ఆమనగల్లు, జనవరి 2, ప్రభాతవార్త:** సర్పంచిగా గెలిపిస్తే అసౌకర్యంగా ఉన్న గ్రామ రహదారిని మొదటగా బాగు చేస్తానని ఎన్నికల ముందు మాట ఇచ్చిన అభ్యర్థి సర్పంచుగా గెలిచి ఆ మాట నిలబెట్టుకున్నారు. ఆమనగల్లు మండలం సింగంపల్లి గ్రామ సర్పంచ్ శానమోని సత్యం ఇచ్చిన మాట కట్టుబడి రోడ్డు మరమ్మతులకు శ్రీకారం చుట్టి ప్రజల మందనలు పొందారు. ఆకుతోటపల్లి గేటు నుండి సింగంపల్లి గ్రామం మీదుగా పోలేపల్లి గేటు వరకు ఉన్న రహదారి వర్షాల కారణంగా గుంతలు ఏర్పడి ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఏళ్ల తరబడిగా సమస్య పదే పదే ఉత్పన్నం అవుతుండడంతో ఎన్నికల ముందు హామీగా సత్యం ప్రజలకు ఇచ్చారు. దీంతో సర్పంచ్‌గా గెలిచిన సత్యం ఇచ్చిన మాట కట్టుబడి శుక్రవారం గ్రామానికి రెండువైపులా ఆకుతోటపల్లి పోలేపల్లి గ్రామాల గేట్లు వరకు రోడ్డు మరమ్మత్తును చేయించి రాకపోకలకు అణువుగా రూపొందించారు. దీంతో గ్రామ ప్రజలు సర్పంచ్ సత్యం ప్రశంసలతో ముంచెత్తారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సీహెచ్ రవీంద్ర, వార్డు మెంబర్స్ నర్సింహా, అయోధ్య, తానేష, మంజుల మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్లు మరింత విస్తరించాలి

**శాసన మండలిలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



మండలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**షాద్‌నగర్ టౌన్, జనవరి 2, ప్రభాతవార్త :** పల్లె సీమల్లో పారిశుద్ధ సమస్యలు, తాగునీటి సమస్యలు, పల్లె ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోవాలని ఎమ్మెల్సీ నవీన్ నాగర్ కుంట నవీన్ రెడ్డి శాసనమండలిలో కోరారు. శుక్రవారం జరిగిన శాసనమండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో గత పరిస్థితులకు అనుగుణంగా పారిశుద్ధ కార్మికులను ఏర్పాటు చేశారని, కాకరమైన గ్రామాలు విస్తరించి అవసరాలు పెరిగాయని కానీ పారిశుద్ధ కార్మికుల సంఖ్య మాత్రం పెరగలేదని వివరించారు. పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని సూచించారు. అదేవిధంగా పారిశుద్ధ కార్యక్రమం కార్మికులకు కేవలం 9000 వేతనం మాత్రమే చెల్లించటం జరుగుతుందని, వారి వేతనాలను 15 వేలకు పెట్టాలని కోరారు. ఇక గ్రామపంచాయతీలలో గత అవసరాలు అనుగుణంగా అప్పటి ప్రభుత్వం మిషన్ భగీరథ పైప్ లైన్లు వేసిందని, ప్రస్తుతం నీటి అవసరాలు పెరుగుతున్న దృశ్య దానిని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని వివరించారు. ఇక గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కూడా సదుపాయాలు కల్పించాలని, సిబ్బందిని పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ సమస్యలను తప్పనిసరిగా పట్టించుకోవాలని ఆయన అన్నారు.

**ఉద్యమకారుల సమాధుల మీద**

# అధికార పునాదులు

**బిఆర్ఎస్‌పై ఎమ్మెల్యే శంకర్ ధ్వజం**

**అమరవీరులకు కనీస గౌరవం ఇవ్వలేదని మండిపాటు**

**ఉద్యమ సంఘాల జెఏసి ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపానికి భూమి పూజ**



జెఏసి నాయకులతో కలిసి శంకుస్థాపన లో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్ టౌన్, జనవరి 2, ప్రభాతవార్త :** అమరవీరులుగా మారిన తెలంగాణ ఉద్యమకారుల సమాధుల మీద బీఆర్ఎస్ పునాదులు నిర్మించుకొని దశాబ్ద కాలం పాటు రాజ్యమేలినా వారికోసం ఒక్క స్థూపాన్ని నిర్మించలేని దుస్థితిని ఎదుర్కోవాల్సి వచ్చిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ సమీపంలో అమరవీరుల స్థూపం నిర్మా నిర్మాణానికి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరవీరులు, ఇప్పుడున్న ఉద్యమకారులు నిజమైన తెలంగాణను ఆకాంక్షి ఒచిన వ్యక్తులని ప్రశంసించారు. అలాంటి వ్యక్తులకు బీఆర్ఎస్ హయాంలో కనీస గౌరవం దక్కలేదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎలాగో అమరవీరులకు సరైన గౌరవం దక్కలేదని, ప్రస్తుత ప్రభుత్వమైన వారి కుటుంబాలకు అండగా ఉండాలని కోరుకుంటున్నానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అమరవీరుల స్తూపం ప్రతిపాదనను తన వద్దకు తెచ్చినప్పుడు తాను వెన్నంటి ఉంటానని హామీ ఇచ్చానని, ప్రస్తుతం దీనిని వీలైనంత త్వరగా పూర్తి చేయడమే లక్ష్యమని వెల్లడించారు. ఎలాంటి కార్యక్రమాలైనా జరుపుకునేందుకు వీలుగా ఈ స్థూపం వద్ద ఒక వేదిక కూడా నిర్మిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ టిజెఎసి చైర్మన్ జనార్ధన్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి వెంకట్ రాంరెడ్డి, టిజెఎసి నేత షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరక్టర్ త్రిప్పిశెట్టి కర్ణకర్, తెలంగాణ ఉద్యమ కారులు మంగులల్ నాయక్, ఎమ్మె సతయ్య, టీజేఏసీ నేతలు రామరావు, ఎం వెంకట్ రెడ్డి, నక్క బాలరాజు, తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ కో కన్వీనర్ జాంగారి రవి , టిజెఎసి రాష్ట్ర నేత శ్రీనివాస్ రాజు, సంఘాల నేతలు తిరుమలయ్య, హెల్త్ శ్రీనివాస్, సత్యం, పులి మామిడి విరంజయ్య గౌడ్, అర్జునప్ప, బాధేపల్లి సిద్దార్థ, టెలిఫోన్ వెంకటయ్య, రవీంద్రనాథ్, గొర్ల రాము, మేకల వెంకటేష్, అన్నారం బాలు నాయక్, అదెల్ల రాజు, మందారం నర్సింహులు, నర్సింహులు, కృష్ణ, సోలిపుర్ శివ,తెలంగాణ అమరుడు పాపకంటి శేఖర్ సోదరుడు కృష్ణ, తెలంగాణ జర్నలిస్ట్ ఉద్యమ కారులు మోహన్ రెడ్డి, ఖాజా పాషా(కేపి), భవాని వేణు గోపాల్, కాంగ్రెస్ పార్టీ నేతలు రఘు నాయక్, చెంది తిరుపతి రెడ్డి, బాలరాజు గౌడ్, అగ్గనూర్ బస్వం, జాకారం చంద్ర శేఖర్, మురళీ మోహన్ అప్పీ, మాణిక్యం, లింగారెడ్డి గూడ అశోక్, సీతారాం, శుక్ర వర్ధన్ రెడ్డి, గంట్ల వెల్లి గ్రామ సర్పంచ్ శివ కుమార్, మంచి రేవుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## వారానికి ఒకసారే మంచి నీళ్లు!

**మేడ్చల్ మున్సిపాల్టీలో మహిళల నిరసన**

**అధికారులు స్పందించకపోతే కార్యాలయం ముట్టడిస్తామని బిజెపి నేతల హెచ్చరిక**



మంచినీటి సమస్యను వివరిస్తున్న మహిళలు

**మేడ్చల్, జనవరి 2, ప్రభాతవార్త :** క్షేత్ర స్థాయిలో నెలకొన్న నీటి సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు మేడ్చల్ మున్సిపల్ బిజెపి నాయకులు బూత్ స్థాయిలో బీజేపీ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాల శైలజా హరినాథ్, బూత్ అధ్యక్షులు బాబు రాజ్, ఈశ్వర్ కురుమ ఆధ్వర్యంలో బూత్ స్థాయి పర్యటని నిర్వహించారు. అందులో భాగంగా శుక్ర వారం అత్వెల్లి గ్రామాన్ని బిజెపి నాయకులు సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్న నీటి కష్టాలను నేరుగా అడిగి తెలుకున్నారు. ఈ సందర్భంగ స్థానిక మహిళలు తమ కష్టాలను మిగతా 2లో

# మరోసారి సమర శంఖం





జిల్లాలో రాజకీయ వాతావరణం మరోసారి వేడెక్కనుంది. ఇటీవల ముగిసిన పంచాయతీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధించిన అధికార కాంగ్రెస్ పార్టీ.. అదే ఉత్సాహంతో రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సమరశంఖం పూరించేందుకు సిద్ధమవుతోంది. విద్యార్థుల వార్షిక పరీక్షల సీజన్ ప్రారంభం కాకముందే.. ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం జనవరి మూడో వారం నాటికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం ఇప్పటికే సంకేతాలు పంపింది.

**పంచాయతీ జోష్‌తో మున్సిపల్ ఎన్నికలకు సమాయత్తం**

**ఫిబ్రవరి లేదా మార్చిలో నోటిఫికేషన్ ?**

**వార్డుల వారీగా ఓటర్ల జాబితా విడుదల**

**త్వరలో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి**

**నెలాఖరు కల్లా ఉన్నతాధికారులకు నివేదిక**

**కొత్త ఓటర్ల నమోదుకు నో ఛాన్స్**

**తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్‌లలో ఎన్నికల హీట్**

ప్రభాతవార్త, **వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** పంచాయతీ ఎన్నికల ఊపుతో మున్సిపోల్స్ నిర్వహణకు రంగం సిద్ధమవుతోంది. ఫిబ్రవరి లేదా మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ కావచ్చని అధికారవర్గాలు భావిస్తున్నాయి. ఈలోగా అధికారులు పలు అంశాలపై కసరత్తులు చేస్తున్నారు. ప్రస్తుతం వార్డుల వారీగా ఓటర్ల జాబితాను బహిర్గతం చేయనున్నారు.

త్వరలో రిజర్వేషన్ల ప్రక్రియ కూడా పూర్తి చేయనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఉన్న ఓటర్ లిస్టు ప్రకారమే మున్సిపల్ ఎన్నికలు జరుగనున్నాయని చెబుతున్నారు. ఈనెలాఖరు కల్లా ప్రక్రియ పూర్తి చేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పదవి కాలం కూడా దాదాపు పూర్తి కావస్తున్న దరిమిలా ముందస్తుగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్నారు.

జిల్లాలో తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్ మున్సిపాలిటీలు ఉన్నాయి. తాండూరు, వికారాబాద్ మున్సిపాలిటీల ద్వితీయ శ్రేణిగా పరిగణలో ఉండగా పరిగి, కొడంగల్ మున్సిపాలిటీలు తృతీయశ్రేణిగా ఉన్నాయి. ఈ నాలుగింటిలో తాండూరుకు మాత్రమే 60 ఏళ్ల చరిత్ర ఉండగా వికారాబాద్ నగర పంచాయతీ నుంచి ఇరవై ఐదేండ్ల క్రితం మున్సిపాలిటీగా ఆవిర్భవించింది. 2019లో కొడంగల్, పరిగి గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా గుర్తించారు. ఈ రెండింటికీ 2020లో తొలి పాలకవర్గాలు ఏర్పడ్డాయి. తాండూరు పట్టణ జనాభా శరవేగంగా పెరుగుతోంది. ప్రస్తుతం తాండూరు పట్టణ జనాభా 94 వేలకు పైగా ఉండగా వికారాబాద్ పట్టణ జనాభా 70 వేలు, కొడంగల్ పట్టణ జనాభా 24 వేలు, పరిగి పట్టణ జనాభా 32 వేల వరకు ఉన్నట్లు సమాచారం. ఓటర్ల సంఖ్య కాస్త తక్కువగా ఉంటుంది. ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ వేగవంతంగా సాగుతున్నందున కొత్త ఓటర్ల నమోదుకు ఛాన్స్ లేదని అధికారులు చెబుతున్నారు.

తాండూరు మున్సిపాలిటీలో 36 వార్డులు ఉండగా వికారాబాద్‌లో 28, పరిగిలో 18, కొడంగల్‌లో 12 వార్డులు ఉన్నాయి. మున్సిపాలిటీల పదవీ కాలం నిరుడు జనవరి నాటికే ముగిసింది. సుమారు ఏడాది కాలంగా ఎన్నికలు ఎప్పుడొస్తాయోనని ఎదురు చూస్తున్నారు. పాలకవర్గాలు లేక అభివృద్ధి కుంటుపడుతోంది. అధికారులు అభివృద్ధిపై పెద్దగా ఫోకస్ పెట్టడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. స్థానిక సంస్థలు ఉంటే చైర్మన్లు, కౌన్సిలర్లు ఎప్పటికప్పుడు తమ వార్డుల అభివృద్ధి కోసం ఒత్తిడి పెంచుతారు. ఇప్పుడు పాలకవర్గాలు లేనందున ఎమ్మెల్యేలపైనే అధిక భారం పడుతోంది.

**తుది ఓటర్ల జాబితా 10న విడుదల**

**కొడంగల్, జనవరి 2, ప్రభాతవార్త :** ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు కొడంగల్ మున్సిపాలిటీ ఓటరు జాబితాను విడుదల చేసినట్లు మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ తెలిపారు. మున్సిపాలిటీలో మొత్తం 11,668 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 5,661, మహిళలు 6,007 ఉన్నారని తెలిపారు. ఓటరు జాబితాపై అభ్యంతరాలు ఉంటే పురపాలిక కార్యాలయంలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలన్నారు. తుది ఓటరు జాబితా ఈనెల 10న విడుదల చేస్తామని తెలిపారు.

## ఏ ఎన్నికలొచ్చినా కాంగ్రెస్‌దే విజయం

**క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లురవి**



మల్లు రవికి శుభాకాంక్షలు తెలుపుతున్న షాద్‌నగర్ కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్ టౌన్, జనవరి 2, ప్రభాతవార్త :** రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని అంతేకా కుండా తెలంగాణలో మొదలైన ప్రభంజనం వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో దేశవ్యాప్తంగా విజయభేరి మ్రోగించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి తెలిపారు.

శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గానికి చెందిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ గిరిజన విభాగం కోఆర్డినేటర్ రఘునాయక్, పట్టణ సీనియర్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డిలు ఎంపీ మల్లురవిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఆయనకు శాలువా బొకే అందజేశారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల ప్రస్తావన కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర రాజకీయ భవిష్యత్ ప్రణాళిక అంశాలను ప్రస్తావించినట్లు రఘునాయక్ తెలిపారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు ప్రవచనం చేసుకోవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్ కాలంలో మిగతా 2లో

## క్యాడర్‌కు కమలం అలర్ట్

**మున్సిపాల్టీలలో బిజెపి విజయానికి నాయకులు సిద్ధం కావాలని పిలుపు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 2, ప్రభాతవార్త :** రానున్న మున్సిపల్ ఎన్నికలకు బిజెపి సమాయత్తం అవుతుందని, మేడ్చల్ జిల్లాలోని మూడు మున్సిపాల్టీలలో బిజెపి విజయానికి నాయకులు సిద్ధం కావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లాలోని మూడు మున్సిపాల్టీలు అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్‌లకు త్వరలో ఎన్నికలు జరుగనున్నందున ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ సమక్షంలో జరిగింది. జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి గెలుపు దిశగా పార్టీ నాయకులు సిద్ధం కావాలన్నారు. ఎన్నికల్లో గెలవటమే లక్ష్యంగా పార్టీ బలాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ధీటుగా బిజెపి నాయకులు పని చేయాలని, ప్రజలు బిజెపి వైపున చూస్తున్నారని ప్రజల్లో ఉండాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని, ప్రతి బూత్ వార్డు వారీగ ప్రత్యేక దృష్టి సారించాలని పార్టీ నాయకులకు సూచించారు. బిజెపి పట్ల ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని, నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు పి.విక్రమ్‌రెడ్డి, నాయకులు నందారెడ్డి, చంద్రారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర బిజెపి కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి

## మాస్టర్ ప్లాన్ లేకుండా అశాస్త్రీయం

**ఔటర్ భూసేకరణలో వ్యాపారవేత్తలు, బిల్డర్లే లాభపడ్డారు - నష్టపోయిన గ్రామాలను మల్టిపుల్ జోన్‌లలోకి మార్చాలి - కార్పొరేషన్‌ల పునర్వ్యవస్థీకరణపై బండారు ధ్వజం**



మాట్లాడుతున్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**మేడ్చల్, జనవరి 2, ప్రభాతవార్త :** మాస్టర్ ప్లాన్ లేకుండా పరిపాలన సౌలభ్యం కోసమని పరిధిని పెంచి కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడం పూర్తిగా అశాస్త్రీయమని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. మేడ్చల్ మండల పరిధి నూతన్‌కల్ గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించి రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక లేకుండా కార్పొరేషన్ పరిధిని విస్తరించడం, సమీప గ్రామాలను కలిపి మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడం సాంకేతపరంగా లేవని తెలిపారు. ఔటర్‌రింగు రోడ్డు ఏర్పాటు చేయడం సబబే అయినా ఔటర్ భూసేకరణలో గ్రామాలు నష్టపోయాయని, దీంతో రైతులే మునిగిపోయి వ్యాపారవేత్తలు, బిల్డర్లు లాభపడ్డారని అన్నారు. ఔటర్ పరిసర గ్రామాల్లోని భూములు కన్జర్వేషన్ జోన్‌లో ఉండటంతో ప్రస్తుతం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వీటిని మల్టిపుల్ జోన్‌లలోకి మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని త్వరలోనే ముఖ్యమంత్రిని దృష్టికి తీసుకెళతానని, గ్రామ రైతులు కూడ ఉత్తరాల సేకరణ చేపట్టాలని సూచించారు. ఇక ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన వారందరికి పంట రణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. నూతన్‌కల్ గ్రామంలో కేవలం 10 శాతం మంది రైతులకు రుణమాఫీ కావడం దారుణమని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం వెంటనే రుణమాఫీ చేయాలని, రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు మల్లారెడ్డి, సీనియర్ నాయకుడు శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బలరాంరెడ్డి, బాలనర్సింహా, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సురేష్‌రెడ్డి, నాయకులు అశోక్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**దారి కనపడక వాహనచోదకుల నరకయాతన**

**రహదారులపై నిలిచిపోతున్న వాహనాలు కొత్తూరులో ప్రయాణికుల కష్టాలు..**

# పల్లెలపై మంచు దుప్పటి



కొత్తూరులో మంచు తీవ్రత దృశ్యం

**కొత్తూరు, జనవరి 2, ప్రభాతవార్త :** శుక్రవారం తెల్లవారుజాము నుంచే కొత్తూరులో విపరీతమైన మంచుతో కమ్ముకుపోయింది. దట్టమైన మంచు కురిసిన కారణంగా రహదారులు పూర్తిగా కనిపించ కుండా మంచుతో కప్పేసింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఉదయం పనుల నిమిత్తం బయలుదేరిన ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు రాకపోకలకు తీవ్ర అవరోధాలు ఎదుర్కొని నెమ్మదిగా ప్రయాణించాల్సి వచ్చింది. కొన్నిచోట్ల వాహనాలు నిలిచిపోయిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. మంచు తీవ్రత ఎక్కువగా ఉండటంతో చలి వణికిస్తోంది. ఉదయం వేళ బయటకు వెళ్లాలంటేనే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది. చిన్నా రులు, వృద్ధులు ఇళ్లకే పరిమితమయ్యారు. సాధారణ జీవనం కొంత మేర అస్తవ్యస్తమైంది. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు కూడా మంచు కారణంగా ఇబ్బందులు పడ్డారు. పం టలపై మంచు ప్రభావం పడే అవకాశముందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాతా వరణం ఒక్కసారిగా మారిపోవడంతో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు సూచిస్తున్నారు.




మధ్యాహ్న భోజనాన్ని పరిశీ లిస్తున్న సర్పంచ్

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్**

**కుల్కచర్ల, జనవరి 1, ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లాల్‌సింగ్‌తాండ గ్రామ పంచాయతీలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ..విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైనభోజనం అందించాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయేల పాఠలు బోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి శారద ఉప సర్పంచ్ బుజ్జి బాయి, నాయకులు దశరత్, రవి నాయక్, పాల్గొన్నారు.




# యు టి ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**తలకొండపల్లి, జనవరి 2, ప్రభాత వార్త:** తలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో క్యాలెండర్, జిల్లా కమిటీ క్యాలెండర్ , డైరీలను ఆవిష్కరించారు. శుక్రవారం మండల కేంద్రములో మండల చంప్లా నాయక్ ,తలకొండపల్లి కాంప్లెక్స్ హెడ్ మిస్ట్రెస్ ఝాన్సీ లక్ష్మి గార్లచే ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి రాములయ్య గారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలపై త్వరలోనే టీఎస్ యుటిఎఫ్ గా కార్యక్రమాలు చేపట్టి పెండింగ్ బిల్లులతో పాటు పిఆర్సి ని ప్రకటించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని తెలియజేశారు. కార్యక్రమానికి హాజరైన మండల కమిటీ బాధ్యులు అధ్యక్షులు ఎం. విష్ణు మూర్తి, ప్రధాన కార్యదర్శి తోటపల్లి సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు రమేష్ మరియు తాళ్ల పావని కోశాధికారి జె. యాదయ్య, మండల ఉపాధ్యాయులు బాలకృష్ణ, శ్రీరాములు, షహనాజ్ సుల్తానా, మల్లేష్, శేఖర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ శ్రీశైలం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి పంటకు యూరియా సిద్ధం

**-జిల్లా వ్యవసాయశాఖ అధికారి రాజారత్నం**

**వికారాబాద్, జనవరి 2, ప్రభాతవార్త :** యాసంగి పంటకు సంబంధించి రైతులకు అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని మండలాల్లో ఉన్న డీలర్ల వద్ద యూరియా ను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 3,545 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. రైతులు డీలర్ల వద్దకు వెళ్లి అవసరం మేరకు యూరియా ను పొందవచ్చునని ఆయన తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు యూరియా అందుబాటులో ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. యూరియా కొనుగోలు విషయంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వ్యవసాయ శాఖ దృష్టికి తీసుకురావాలని ఆయన ఆ తెలిపారు.

# ఇందిరా మహిళ శక్తితో ఆర్థిక ప్రగతి

**సర్పంచ్ మడుగు శ్రీనివాస్**




ఇందిరా మహిళ శక్తి చీరలను పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటి ఛైర్మన్ ఆంజనేయులు

**కుల్కచర్ల ,జనవరి 2, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళశక్తి పథకంతో మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తున్నారని సర్పంచ్ మడుగు శ్రీనివాస్, పాంబండ ఆలయ ఛైర్మన్ కొట్ల మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామపంచాయితీలో ఇందిరా మహిళ శక్తి చీరలను మహిళ సంఘం మహిళతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళల ప్రగతి కోసం ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పథకాన్ని అమలు చేస్తుందని వివరించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరలను చేయాలనే లక్ష్యంతో ఆర్టీసి బస్సులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటిన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పెరటికోళ్ల పెంపరం, ఇతర స్వయం ఉపాధి పథకాలతో ఆర్థికంగా భరోసా అందిస్తుందని వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యమ్రంలో ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి సిసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం

**సర్పంచ్ శాంతి తులసి రామ్ నాయక్**

**కుల్కచర్ల, జనవరి 2 ,ప్రభాతవార్త:** త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ శాంతి తులసి రామ్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని పటేల్‌చెరువు తాండ గ్రామ పంచాయతీ పరిధిలో కిచ్చనకుంట తాండకు నీటి సమస్యఉందని తాండవాసు తెలుపడంతో వెంటనే స్పందించి మిషన్ భగిరత సిబ్బందితో కలిసి జెసిబి సహాయంతో సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్ని అన్నారు.



జెసిబి సహాయంతో పైప్‌లైన్ తీస్తున్న సర్పంచ్

# గ్రామాల అభివృద్ధికి సహకారం అందించాలి



అధికారులను సన్మానిస్తున్న సర్పంచ్ చెన్నయ్య,ఇతర నేతలు

**చౌడపూర్, జనవరి 2, ప్రభాతవార్త :** మండలాధికారులు గ్రామ పంచాయితీల అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ పండుగ చెన్నయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల అధికారులైన తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ సోమలింగం, డిప్యూటి తహసిల్దార్ షాఫలి, సూపరింటెంట్ రమేష్‌లను విఠలాపూర్ సర్పంచ్, పలువురు నాయకులతో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సున్నాల యాదమ్మ బుచ్చయ్య, వార్డు మెంబర్లు , మండల వ్యవసాయ అధికారి పరిమళ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, వార్డ్ మెంబర్లు కృష్ణయ్య, షరీఫ్, నరసింహులు, సురేష్, ఖాజా పాషా, చిన్న, బాల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి నేతల ఆర్థిక సాయం

**ఆమనగల్లు (కడ్తాల), ప్రభాతవార్త:**

కడ్తాల మండల కేంద్రానికి చెందిన బోసు నారయ్య అనారోగ్యంతో గురువారం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి దశరథ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ భావండ్ల ఆనంద్, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి శుక్రవారం నారయ్య పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనం తరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ రూ.5000, భావండ్ల ఆనంద్ రూ.5000, గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి రూ.5000 బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అంద జేస్తున్న బి.ఆర్.ఎస్ పార్టీ నేతలు

# పోచారంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**జోనల్ కమిషనర్ రాధికాగుప్తాకు వినతి**

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 2, ప్రభాత వార్త:** పోచారం డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ మాజీ ఛైర్మన్ బి. కొండల్ రెడ్డి ఉప్పల్ జోనల్ కార్యాలయంలో కమిషనర్ రాధికా గుప్తాను, ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణిలను శుక్రవారం వేర్వేరుగా కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. పోచారం డివిజన్ పరిధిలో చెరువుల సుందరీకరణ, అన్నోజిగూడలోని తాత్కాలిక డంపింగ్‌యార్డు తరలింపు, మూసీ పరివాహక నాళాలను పూడికతీయాలని, చెరువులో డ్రైనేజీనీళ్లు కలవకుండా కఠినచర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. పోచారం డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని కమిషనర్ పేర్కొన్నట్లు తెలిపారు ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణిలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు.



పోచారం డివిజన్‌లో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికగుప్తాకు వినతి పత్రం అందజేస్తున్న మాజీ మున్సిపల్ ఛైర్మన్ బి. కొండల్ రెడ్డి.

# వెల్జాల్ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు రండి

**ఎంపి, ఎమ్మెల్యేలకు ఆహ్వానం**

**తలకొండపల్లి ,జనవరి2, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలం పరిధిలోని వెల్జాల్ గ్రామంలో జరిగే శ్రీవేదాద్రి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోతవాలకు రావాలని నాగర్ కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లురవి, స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డికి ఆహ్వాన పత్రాలు అందించారు. శుక్రవారం హైదరాబాద్ లోని వారింటికి వెళ్లి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికను వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్త జి శ్రీనివాసమూర్తిఅందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఎ మధుసూదన్ రెడ్డి, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ ఎ అంజయ్యగౌడ్, మాజీ ఉప సర్పంచ్ లు బి.నర్సింలు, ఎం.ఎ. అజీజ్ మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి ఆరిఫ్ నాయకులు ఎల్ మల్లేష్ వద్దే రాజు, పులిజాల విష్ణు, ఏ కిరణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపి మల్లు రవికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న గ్రామస్తులు

# జిల్లాలో అవసరం ఉన్నచోట నిధులు కేటాయించండి

**ఎంపిని కోరిన బిజెపి నేతలు**

**వికారాబాద్, జనవరి 2, ప్రభాతవార్త :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా బిజెపి నేతలు శుక్రవారం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో అవసరం ఉన్న చోట ఎంపీ నిధులు కెటాయించాలని బిజెపీ నాయకులు ఎంపిని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కన్వీనర్ ప్రహ్లాద్ రావు, జిల్లా మాజీ అధ్యక్షులు మాధవ రెడ్డి, సీనియర్ నాయకులు యు.రమేష్ కుమార్, జిల్లా దిశా కమిటీ సభ్యులు, బిజెపి అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు, నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, పాండు గౌడ్, ధారూర్ మండల పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, భద్రేశ్వర్, రుద్రారం సర్పంచ్ ఉపేందర్, పెండ్లిమడుగు సర్పంచ్ పెద్ద సంతోష, మాజీ ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ రుద్రారం వెంకటయ్య తదితరులు ఉన్నారు.



ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతున్న బిజెపి నాయకులు

# గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

**కొడంగల్ అభివృద్ధి అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి**

**దుద్యాల్, జనవరి 2, ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పోలేపల్లి ఎల్లమ్మ దేవత ు దర్శించుకుని హకీంపేట్, వాల్యా నాయక్ తాండ, దుద్యాల్ తదితర గ్రామాలు సందర్శించి సర్పంచులు, ఉప సర్పంచుల ు సన్మానించారు. వాల్యా నాయక్ తాండ సర్పంచ్ దేవీబాయి, దుద్యాల్ సర్పంచ్ సంగీత వాణి, దుద్యాల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం గౌడ్ వేర్వేరుగా గ్రామంలో చేపట్టవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో కూడిన వినతి పత్రాలు ఇస్తూ నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్, ఎమ్మార్వో కిషన్, ఎంపిడిఓ జైపాల్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ సురేందర్ రెడ్డి, ఎంపీవో సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అవుటి శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య, రవీందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కాడ వెంకట్‌రెడ్డికి వినతిపత్రాలు సమర్పిస్తున్న సర్పంచ్‌లు

# వాహనదారులు నిబంధనలు పాటించాలి

**-జిల్లా రవాణాశాఖ అధికారి వెంకట్‌రెడ్డి**

**వికారాబాద్, జనవరి 2, ప్రభాతవార్త :** వాహనదారులు తప్పనిసరి నిబంధనలు పాటించాలని జిల్లా రవాణాశాఖ అధికారి పి.వెంకట్‌రెడ్డి తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయ ఆవరణలో జరిగినటువంటి రోడ్డు భద్రత కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వాహనదారులకు, సిబ్బందితో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వికారాబాద్-హైదరాబాద్ వెళ్లే రహదారి పై వెళ్లే వాహనదారులకు హెల్మెట్ ధరించకుండా, సీట్ బెల్ట్ పెట్టుకోకుండా ప్రయాణించే వాహనదారులకు గులాబీ పువ్వు ఇచ్చి రోడ్డు భద్రత గురించి వివరించి సీట్ బెల్ట్. హెల్మెట్ పెట్టుకోకుంటే ,రోడ్డు భద్రత నియమాలు పాటించకుంటే కలిగే అనర్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్డు భద్రత నిబంధనలపై వాహనదారులకు పువ్వు ఇచ్చి అవగాహన కల్పిస్తున్న ఆర్టీఓ వెంకట్‌రెడ్డి

# ప్రహరీ గోడకు ఆనుకున్న చెట్లను తొలగించండి !

**కొందుర్గు, జనవరి 2, ప్రభాతవార్త :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడకు ఆనుకుని ఉన్న చెట్లను వెంటనే తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణ తో పాటు ప్రహరీ గోడ సమీపంలో గత 15 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం ఆదేశాల మేరకు పచ్చదనం పరిశుభ్రత లో భాగంగా మొక్కలు నాటారు. ప్రభుత్వ ఆశయం మంచిదైనప్పటికీ ఆ మొక్కలు పెరిగి పెద్ద, పెద్ద చెట్లు గామారాయి. ఆ చెట్ల ఏర్లు ప్రహరీ గోడ పునాదుల్లోకి పోవడంతో ప్రహరీ గోడపగుళ్లు ఏర్పడుతున్నాయి. అంతేగాకుండా మరుగుదొడ్ల, మూత్రశాలల పైప్ లైన్లు తరచుగా జాము కావడంతో సిబ్బంది, రోగులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆస్పత్రి రక్షణ కోసం లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రహరి గోడ పగులు రావడంతో కూలిపోయే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి గ్రామస్తులు అంటున్నారు.

**ఉన్నతాధికారుల స్పందించాలి.......**

లక్షల వ్యయంతో నిర్మించిన ప్రహరి గోడ పగుళ్లకు కారణమైన చెట్లను తొలగించేందుకు సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి ప్రహరీ గోడను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# ఎజెంట్‌ఎక్స్ హ్యాకథాన్‌లు విద్యార్థుల భవిష్యత్తును టెక్ లీడర్లుగా తీర్చిదిద్దుతాయి

**సేల్స్‌ఫోర్స్ అంబాసిడర్ ఆనంద శంకర్ జోర్దార్**

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 2, ప్రభాత వార్త:** ఎజెంట్‌ఎక్స్ హ్యాకథాన్‌లు విద్యార్థులను భవిష్యత్తు టెక్ లీడర్లుగా తీర్చిదిద్దుతాయని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సేల్స్ ఫోర్స్ మ్యూల్ సాఫ్ట్ అంబాసిడర్ ఆనంద శంకర్ జోర్దార్ అన్నారు. పోచారం డివిజన్ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీ ఐటీ డిపార్టుమెంటు ఆధ్వర్యంలో సేల్స్ ఫోర్స్ ఎజెంట్‌ఎక్స్ హ్యాకథాన్ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభంచారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆనంద్ శంకర్ జోర్దార్, యూనివర్శిటీ డీన్ విజయ్‌కుమార్, హైదరాబాద్ ఈఈఈ సెక్షన్ వైస్‌చైర్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ బాలప్రసాద్‌రెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన సదస్సులో సేల్స్ ఫోర్స్ మ్యూల్ సాఫ్ట్ అంబాసిడర్ ఆనంద శంకర్ జోర్దార్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యలో హ్యాకథాన్‌లు కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యార్థులను రియల్ వరల్డ్ సమస్యలను అర్థం చేసుకుని సాంకేతిక పరిష్కరాలు రూపొందించేస్థాయికి తీసుకెళ్తాయని అన్నారు. సేల్స్ ఫోర్ వంటి గ్లోబల్ టెక్నాలజీలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు. అవుట్‌కమ్ బేస్ట్ ఎడ్యుకేషన్ విధానాన్ని అనుసరిస్తూ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతోందని తెలిపారు. సేల్స్ ఫోర్స్ ఎజెంట్‌ఎక్స్ హ్యాకథాన్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల లెర్నింగ్ అవుట్‌కమ్‌లను మరింత బలపరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ చలపతి, డీన్ అకాడమిక్స్ కె. సుధీర్‌రెడ్డి, సీఎస్‌ఈ డీన్ విష్ణుమూర్తి, డైరెక్టర్ అడ్మిషన్స్ డాక్టర్ శ్రీనివాసరావు, ఐటీ హెడ్ ఆఫ్‌ది డిపార్టుమెంటు నితీశ్ శర్మ, ప్లేస్‌మెంటు ఆఫీసర్ సిద్ధార్థ ఘోష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో జ్యోతి ప్రజ్వలన చేసి ఎజెంట్‌ఎక్స్ హ్యాకథాన్‌ను ప్రారంభించిన సేల్స్‌ఫోర్స్ మ్యూల్‌సాఫ్ట్ అంబాసిడర్ ఆనంద శంకర్ జోర్దార్ తదితరులు.



ఎమ్మెల్యే కసిరెడ్డిని కలుసుకున్న ఎంపిడివో కుసుమ మాధురి

# ఎమ్మెల్యేను కలిసిన అధికారులు

**ఆమనగల్లు, జనవరి 2, ప్రభాతవార్త :** కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డిని శుక్రవారం పలు శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నూతన సంవత్సరం 2026 ఆరంభం పురస్కరించుకొని ఎంపిడివో కుసుమ మాధురి నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో కసిరెడ్డిని కలుసుకుని పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో మండల అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షి ంచినట్టు ఎంపిడివో తెలిపారు.



క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ విజయరామారావు

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

**దుద్యాల్, జనవరి 2, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీఎస్ యుటిఎఫ్ కృషి చేస్తుందని యూనియన్ మండల అధ్యక్షుడు కూర నరసింహులు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఎలు విడుదల చేసి, పిఆర్సి ని త్వరగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల విద్యావనరుల కేంద్రంలో టిఎస్ యుటిఎఫ్ 2026 క్యాలెండర్‌ను మండల విద్యాధికారి విజయరామారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జనరల్ సెక్రెటరి రాములు, ఎఫ్డబ్ల్యూఎఫ్ కన్వీనర్ రామకృష్ణ, జిల్లా కన్వీనర్లు మల్లప్ప, అంజనాయక్, యాదగిరి టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్, వెంకటేష్, మల్లేష్, పారిజాత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## హకీంపేట్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**దుద్యాల్, జనవరి 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని హకీంపేట్ గ్రామంలో గ్రామ మహిళా సమైక్య, అంగన్వాడి భవన నిర్మాణాలకు సర్పంచ్ రవీంద్ర నరసింహారెడ్డి భూమి పూజ చేశారు. కాడ ప్రత్యేక నిధులు రూ.30 లక్షలతో మహిళా సమైక్య, రూ.15 లక్షలతో అంగన్వాడి భవనాల నిర్మాణం చేపట్ట ఎన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తహసిల్దార్ కిషన్, మండల అభివృద్ధి అధికారి జైపాల్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ సురేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఆనంద్ నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జింకలి చంద్రయ్య, చాకలి శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడి భవన నిర్మాణానికి భూమి చేస్తున్న సర్పంచ్



పంచాయతీ భవన పనులను పరిశీలి స్తున్న సర్పంచ్

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**సర్పంచ్ దేవిబాయి దేవ్‌జ్య నాయక్**

**కుల్కచర్ల, జనవరి 2, ప్రభాతవార్త :** ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సర్పంచ్ దేవిబాయి దేవ్‌జ్య నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని(కె) చెరువుముందలి తాండ గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవానన్ని ఉప సర్పంచ్ సరోజ, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ గౌడ్‌తో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ..గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామన్నారు. గ్రామ అభివృద్ధికి నిరంతం కృషి చేస్తామన్నారు.



తలకొండపల్లిలో క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఆర్ఎంపి డాక్టర్లు

# ఆర్ఎంపి డాక్టర్ల క్యాలెండర్ ఆవిష్కరణ

**తలకొండపల్లి జనవరి 2, ప్రభాత వార్త:** తలకొండపల్లి మండల ఆర్ఎంపి డాక్టర్ల నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరణ చేశారు. శుక్రవారం తలకొండపల్లి మండల కేంద్రంలోని సాయిరాం దయాగ్నోస్టిక్ సెంటర్ ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల గ్రామీణ వైద్యుల సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఉపసర్పంచ్ నూకం కోటేశ్వర్ మాజీ సర్పంచ్ లలితా జోతయ్య మార్కెట్ డైరెక్టర్ అజీమ్ బిజెపి జిల్లా నాయకులు శానమోని పాండు ప్రసాద్ వార్డు సభ్యులు వెంకటేష్ యాదవ్ డాక్టర్ కృష్ణ గ్రామీణ వైద్యుల మండల అధ్యక్షుడు తుమ్మ రమేష్ గౌరవ అధ్యక్షులు రవి ప్రసాద్ మరియు గ్రామీణ వైద్యులు మాణిక్యం సత్యం శ్రీనివాస్ వెంకటేష్ శేఖర్ పాండు ప్రభాకర్ శివకృష్ణ రామకృష్ణ మరియు నాయకులు కండె జగతయ్య రవి సురేందర్ రెడ్డి మరియు ల్యాబ్ టెక్నీషియన్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడివో హేమంత్‌కు సన్మానం

**బీరోల్ సర్పంచు, మోముల సుధాకర్, ఉప సర్పంచు రాజు**

**కోట్‌పల్లి, జనవరి 2, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల పరిధిలోని బీరోల్ గ్రామానికి చెందిన నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచు మోముల సుధాకర్ మరియు ఉప సర్పంచు తలారి రాజులు కోట్‌పల్లి కేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారంనాడు ఎంపిడివో హేమంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అయనను సన్మానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధిపై పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఖాజామియా, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



ఎంపిడిఓ హేమంత్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచు మోముల సుధాకర్ ఉప సర్పంచు తలారి రాజు,

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**కేశంపేట ,జనవరి 2, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన కుమ్మరి రాజయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ పట్లూరి హైమావతి జగదీశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజయ్య మృతి పట్ల సంతాపాన్ని తెలిపారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం సర్పంచ్ హైమావతి జగదీశ్వర్ 5 వేలు, కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి 5 వేల రూపాయల ను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జంగయ్య, పుట్నాల అనూష రాజు , కుమ్మరి శేఖర్, నాయకులు రంగు శంకర్, శేఖర్ రెడ్డి, సంతోష్, ప్రసాద్, మల్లేష్, మల్లయ్య, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

